

కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బీజేపీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్, అనిల్‌కుమార్ తదితరులు

మంచినీరు, రోడ్ల ఆధునికీకరణకు చర్యలు : కార్పొరేటర్

ముషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్‌లోని దాయార మార్కెట్ వీధి, పఠాన్‌బస్తీలో మెరుగైన మంచినీటి సరఫరా, రోడ్ల ఆధునికీకరణకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ సుప్రియా నవీన్‌గౌడ్ అన్నారు. గురువారం దాయార మార్కెట్ వీధిలో రోడ్ల నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కంచి కుమార్ ముదిరాజ్ కార్పొరేటర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అనిల్ కుమార్, అజయ్ గుప్తా, రాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలి

ముషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ తీగలకు అడ్డంగా పెరిగి ప్రమాదంగా మారిన చెట్ల కొమ్మలను తొలగించాలని బీఆర్ఎస్ ముషీరాబాద్ అధ్యక్షుడు పూసగోరక్‌నాథ్ విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం ముషీరాబాద్ డివిజన్‌లోని జెమినీకాలనీ, గంగపుత్రకాలనీలో విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు ఆనుకుని ఉన్న సమస్యను ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి బీఆర్ఎస్ నాయకుడు పూసగోరక్‌నాథ్ తీసుకెళ్లారు. ఆయన స్పందించి సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జెమినీ కాలనీలో ప్రమాదంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.

రాంనగర్ డివిజన్‌లో..

రాంనగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ డివిజన్‌లోని పలుచోట్ల కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కార్పొరేటర్ కె.రవి చారి అధికారులకు సూచించారు. గురువారం డివిజన్‌లోని హరినగర్ అబ్బ సాయి మెన్షన్ వద్ద కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మలను ఆయన స్థానికులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీల్లో కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● తెలంగాణ ఉద్యమకారుడు సిరిపురం యాదయ్యకు నివాళి



తెలంగాణ మలిదశ పోరాట ఉద్యమంలో తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన సిరిపురం యాదయ్య 51వ వర్ధంతిని గురువారం సామాజిక కార్యకర్త, న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉస్మానియా ఎన్‌సీసీ గేట్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లకాటి రాజ్‌కుమార్, వేముల బాలరాజ్, సూరజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. - అంబర్‌పేట

నేటి నుంచి 25 వరకు కీళ్ల నొప్పులకు ఉచిత చికిత్స శిబిరం

బర్కత్‌పుర, ఫిబ్రవరి 20(ఆంధ్రజ్యోతి): రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 25 వరకు కీళ్ల నొప్పులకు ఆధునిక పరికరాలతో ఉచిత చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండా శ్రీనివాస్‌రావు తెలిపారు. మోకాళ్లనొప్పులు, నడుము, మెడ, లావు తగ్గడానికి మడిమ, భుజాల నొప్పులు, పక్షవాతానికి ఆధునిక పరికరాలతో ఉచితంగా చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బర్కత్‌పుర శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో పాల్గొనే వారు 9949238492 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.



ఏక్‌మినార్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన నూర్‌ఉద్దీన్

పఠాన్‌బస్తీలో గ్యార్వీ వేడుకలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పఠాన్‌బస్తీలో గురువారం గ్యార్వీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకుడు నూర్ ఉద్దీన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు ముస్లింలతో కలిసి సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు జాఫర్, షాహెద్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని అవార్డులతో సన్మానించాలని రిటైర్డ్ జడ్జి బూర్గుల మధుసూదన్ అన్నారు. త్రివేణి సంగమం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో గురువారం త్యాగరాయ గానసభలో పాటకు పట్టాభిషేకం పేరిట ఘంటసాల, బాబు, సుశీల గానవిభావరి వారి పేరిట గాయనీగాయకులకు అవార్డుల ప్రదాన సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదన్ మాట్లాడుతూ అవార్డులు ప్రోత్సాహాన్ని, ఉత్సాహం ఇస్తాయని అన్నానరు. నిర్వాహకులు, గాయకులు డా.రాజారామన్న, అభినందన సంస్థ ప్రధానకార్యదర్శి ఇ.భవాని, వీణాసరస్వతి, హరిచందన తదితరులు పాల్గొన్నారు.

నలుగురు 8వ తరగతి విద్యార్థుల అదృశ్యం

అంబర్‌పేట, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట పీఎస్ పరిధిలోని ప్రేమ్‌నగర్ న్యూచైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు బుధవారం రాత్రి అదృశ్యమయ్యారు. ప్రేమ్‌నగర్‌కు చెందిన మహ్మద్ అక్బర్ పాషా కుమారుడు మహ్మద్ అజ్మత్(14), కె.విజయ్ భాస్కర్ కుమారుడు కొండపేట తేజనాథ్‌రెడ్డి(14), ప్రేమ్‌నగర్‌కు చెందిన రామ్‌రాజ్‌చౌదరి కుమారుడు నితీష్‌చౌదరి(14), అదే ప్రాంతానికి చెందిన కోరే అశోక్‌కుమార్ కోరే హర్షవర్ధన్(14) స్థానిక న్యూచైతన్య పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు. బుధవారం మధ్యాహ్నం పాఠశాలలో నిర్వహించిన పరీక్షలో వారు కాపీ చేస్తున్నారు. గమనించిన టీచర్ పరీక్షలో కాపీ చేయవద్దని, లేకుంటే తల్లిదండ్రులకు చెబుతానని మందలించారు. దీంతో ఆందోళన చెందిన విద్యార్థులు సాయంత్రం 6 గంటలకు ఇంటికి వచ్చి డ్రెస్ మార్చుకుని, ఇంట్లో వారికి చెప్పకుండా వెళ్లిపోయారు. వారు రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు అంబర్‌పేట పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. వెళ్లిపోయిన విద్యార్థులు కాచిగూడ రైల్వే స్టేషన్ సీసీ టీవీ ఫుటేజీలో కనిపించారు. రాత్రిపూట వారు చాలా సేపు రైల్వే స్టేషన్‌లో ఆడుకున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం వారు ఎటువెళ్లారో అనే విషయంపై విచారణ చేస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



హర్షవర్ధన్



మహ్మద్ అజ్మత్



తేజనాథ్‌రెడ్డి



నితీష్‌చౌదరి

ఆస్తిపన్ను చెల్లించకుంటే ఆస్తులు సీజ్!

మార్చి 31వ తేదీ వరకు తుదిగడువు



జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయ భవనం

- 21 వేల మందికి నోటీసులు జారీ
- అంబర్‌పేట సర్కిల్ రూ.168 కోట్ల టార్గెట్
- ఇప్పటి వరకు రూ.47 కోట్ల వసూలు
- రూ.116.45 కోట్ల బకాయి పడిన ప్రభుత్వరంగ సంస్థలు
- మిగతా టార్గెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు
- జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీఎంసీ మారుతీ దివాకర్

ఆస్తి పన్ను చెల్లించకుంటే ఆస్తులను సీజ్ చేస్తామని జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్ హెచ్చరిస్తోంది. పన్ను చెల్లించని 21 వేల మంది ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేసింది. ఈ సంవత్సరం రూ.168 కోట్లు వసూలు చేయాలని అంబర్‌పేట సర్కిల్ టార్గెట్ పెట్టుకుంది. ఇప్పటి వరకు రూ.47 కోట్లు వసూలయ్యాయి. జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్‌కు ప్రభుత్వరంగ సంస్థలు రూ.116.45 కోట్ల బకాయి పడ్డాయి.

రాంనగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను చెల్లించని 21 వేల మంది ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలు, టార్గెట్‌కు చేరుకునేందుకు సర్కిల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలో 67వేల మంది ఇంటి యజమానులు ఉండగా ఆస్తిపన్ను చెల్లించని 21 వేల మందికి నోటీసులు జారీచేశారు. అంబర్‌పేట సర్కిల్ 2025 మార్చి 31వ తేదీలోపు రూ.168 కోట్ల ఆస్తిపన్ను వసూలుచేయాలని జీహెచ్‌ఎంసీ టార్గెట్ విధించింది. అయితే ఇప్పటి వరకు సిబ్బంది రూ.47 కోట్లను వసూలు చేసి జీహెచ్‌ఎంసీ ఖజానాకు జమ చేశారు. మిగిలిన టార్గెట్‌కు చేరుకునే చర్యల్లో భాగంగా నోటీసులను ఇచ్చే ప్రక్రియ వేగవంతం చేశారు. గత సంవత్సరం ఈ సర్కిల్‌కు దాదాపు రూ.60 కోట్ల టార్గెట్ ఇవ్వగా దాదాపు రూ.37 కోట్లు వసూలు చేసింది. ఈ సంవత్సరం జీహెచ్‌ఎంసీ ఆర్థికలోడ్‌ను అధిగమించేందుకు ప్రైవేట్ సంస్థల ఆస్తిపన్నుతోపాటు ప్రభుత్వరంగ సంస్థల నుంచి ఆస్తిపన్ను వసూలుచేయాలని ప్రణాళిక రూపొందించింది. సర్కిల్ పరిధిలోని ప్రభుత్వరంగ సంస్థలకు కూడా నోటీసులు జారీ చేయడం విశేషం.

మార్చి 31వ తేదీలోపు ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆస్తులు సీజ్ చేస్తామని కమిషనర్ హెచ్చరిస్తున్నారు. ఆస్తి పన్ను చెల్లించే వారికి ప్రతి రోజూ జీహెచ్‌ఎంసీ బిల్‌కలెక్టర్, ఇన్‌స్పెక్టర్లు ఫోన్లు చేస్తూ వెంటనే ఆస్తిపన్ను చెల్లించాలని తెలియజేస్తున్నారు. కమర్షియల్ సంస్థలపై ఎక్కువ ఒత్తిడి చేస్తూ తమ టార్గెట్ పూర్తిచేయడానికి సర్కిల్ అధికారులు కృషి చేస్తున్నారు.

రూ.116.45 కోట్ల ఆస్తి పన్ను బకాయి పడిన ప్రభుత్వరంగ సంస్థల వివరాలు

నారాయణగూడలోని ఐపీఎం బ్లడ్ బ్యాంక్ చెల్లించాల్సిన ఆస్తిపన్ను రూ.10.15 కోట్లు, నల్లకుంటలోని లెప్రసీ సెంటర్ రూ.7.49 కోట్లు, ఫీవర్ ఆస్పత్రి రూ.77.75 కోట్లు, బర్కత్‌పురలోని నల్సార్ ప్రభుత్వ భవనం రూ.1.21 కోట్లు, హిమాయత్‌నగర్‌లోని పంచాయతీరాజ్ శాఖ రూ.3.43 కోట్లు, బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ ఆఫీసు రూ.3.49 కోట్లు, నారాయణగూడలోని ఎక్సైజ్ శాఖ రూ.4.92 కోట్లు, నారాయణగూడలోని సెంట్రల్ సర్వే ఆఫీసు రూ.2.53 కోట్లు, నారాయణగూడలోని వెటర్నరీ ఆస్పత్రి రూ.1.76 కోట్లు, కాచిగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రూ.0.79 కోట్లు, బర్కత్‌పురలోని టీఎస్‌ఆర్టీసీ రూ.2.93 కోట్లు మొత్తం రూ.116.45 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది.

నోటీసులు జారీ



అంబర్‌పేట సర్కిల్‌కు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇచ్చిన ఆస్తిపన్ను టార్గెట్ చేసుకోవడానికి ముమ్మర ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో భాగంగా ఆస్తి పన్ను చెల్లించని ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలకు నోటీసులు ఇచ్చాం. ఇచ్చిన టార్గెట్ రూ.168 కోట్లలో ఇప్పటికీ రూ.47కోట్లను వసూలు చేశాం. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ మార్చి 31వ తేదీలోపు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి గానీ, మీసేవలో గానీ ఆస్తిపన్ను చెల్లించాలి. లేని పక్షంలో ఆస్తులను జప్తుచేస్తాం.

- మారుతీ దివాకర్, డిప్యూటీ కమిషనర్

వారంలో ఒకరోజు ఖాదీ వస్త్రాలు ధరించాలి: కిషన్‌రెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వారంలో ఒకరోజు ప్రతి ఒక్కరూ ఖాదీ, చేనేత వస్త్రాలను ధరించి, చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. లక్షలాది చేనేతకార్మికులు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని వారికి చేయూతను అందించేందుకు చేనేత దుస్తులు ధరించాలని పిలుపునిచ్చారు. తద్వారా స్వదేశీ ఉత్పత్తులను, స్వదేశీ వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించాలని ఆయన అన్నారు. తమిళనాడు ప్రభుత్వ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న కోఆప్టెక్స్ షోరూమ్‌ను ఆధునీకీకరించి, ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో గురువారం ప్రారంభించారు. ఆధునిక షోరూమ్‌ను తమిళనాడు హ్యాండ్లూమ్స్ శాఖ మంత్రి ఆర్.గాంధీ, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్‌తో కలిసి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చేతివృత్తులను ఆదరించి కార్మికుల ఉపాధి కల్పనకు అండగా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. చేతివృత్తులను ఆదరించి కార్మికులకు ఉపాధి అవకాశాలను పెంచేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఆయన వివరించారు. తమిళనాడు మంత్రి గాంధీ మాట్లాడుతూ భారీ ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర హ్యాండ్లూమ్స్ శాఖ కార్యదర్శి వి.అమృతవల్లి, డైరెక్టర్ ఎం.రవికుమార్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ కోఆప్టెక్స్ మేనేజర్ వీరయ్య, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



కోఆప్టెక్స్ ఆధునిక షోరూమ్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తమిళనాడు హ్యాండ్లూమ్స్ శాఖ మంత్రి ఆర్.గాంధీ

వడ్డెరలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి: మంత్రి పొన్నం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వడ్డెర సామాజికవర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందేవిధంగా సహకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో వడ్డెర సంఘం నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన నివాసంలో కలిసి ఎంబీసీలకు ఎదురవుతున్న పలు సమస్యలను, వివరించి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ వడ్డెర సామాజికవర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం లక్ష్యసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, వడ్డెర సంఘం తెలంగాణ గన్నుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య, సలహాదారులు డా.ఓర్సు కృష్ణయ్య, పల్లెపు లక్ష్మీనారాయణ, సంపంగి రమేష్, సతీష్, గణేష్, శివరాత్రి అంజయ్య, పల్లపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న వడ్డెర సంఘం నేతలు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

24న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద నిరసన : టీడబ్ల్యూజేఎఫ్

నల్లకుంట/ చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టుల నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య వెల్లడించారు. జర్నలిస్టులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గురువారం నగరంలోని త్యాగరాయగానసభలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీమ్, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలకు ప్రభుత్వం గుర్తింపు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేకచట్టం తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి యేడాది పూర్తయినా ఇంత వరకు ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని ఆరోపించారు. జీవో 239 సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి, కాలయాపన చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.బసవ పున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్‌కుమార్, ఎ.ప్రభాకర్, రఘు, నిరంజన్, విజయానంద్, కోశాధికారి వెంకటేశ్వర్లు, కార్యదర్శులు సలీమా, శ్రీనివాస్, అనిల్‌రెడ్డి, చంద్రశేఖర్, జగదీష్, రాజశేఖర్, మానిక్‌ప్రభు, పాండురంగారావు, నాగవాణి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య, సభ్యులు

ఎయిర్ హారన్లు, మల్టీటోన్ సైరన్లు నిషేధం

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు : ట్రాఫిక్ ఏసీపీ

బర్కత్‌పుర, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): వాహనాలకు ఎయిర్ హారన్లు, మల్టీటోన్ సైరన్లను వినియోగిస్తే వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ హెచ్చరించారు. అత్యవసర వాహనాలైన అంబులెన్స్, ఫైర్ ఇంజన్లు, పోలీసు వాహనాలు, నిర్మాణ సామగ్రి వాహనాలు, మోటారు విభాగం అధికారులు మినహాయిస్తే మిగతా వారు ఎవరూ కూడా ఈ సైరన్లను ఉపయోగించకూడదని ఆయన హెచ్చరించారు. గురువారం కాచిగూడ ట్రాఫిక్ సీఐ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో హారన్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనాలకు ఉన్న సైరన్లను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, వాహనదారులు ఎయిర్ హారన్లు, మల్టీటోన్ సైరన్లు వాహనాలకు ఉంటే వాటిని వెంటనే తొలగించుకోవాలని లేని పక్షంలో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ప్రశాంత్, ఏఎస్ఐ అనిల్‌గౌడ్, సిబ్బంది నరేష్, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



కారుకు మల్టీటోన్ సైరన్‌ను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, సీఐ శ్రీనివాస్ తదితరులు

27న మహా అన్నదానం

బర్కత్‌పుర, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): మహబూబ్‌బాద్ కురవి వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 27న మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు వీరభద్రస్వామి సేవాసమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. కాచిగూడలోని సేవాసమితి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వీరభద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 25న అంకురార్పణ, 26న మహా శివరాత్రి సందర్భంగా స్వామి కల్యాణ మహోత్సవం, మార్చి 1న తెప్పోత్సవం, 3న రథోత్సవం, 4న బండ్ల ఊరేగింపు, 5న వసంతోత్సవం, 6న పవలింపుసేవ, 10న శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి మహోత్సవం, 12న 16 రోజుల పండగ ముగింపు వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రాంచంద్రనాయక్, ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఈవో సత్యనారాయణ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ప్రతినిధులు కాసుల మల్లికార్జున్, కాసుల రమణ, చంద్రుడు, సతీష్‌కుమార్, నర్రా దేవేందర్, శోభారాణి, విజయభారతి, శ్వేత, స్రవంతి, స్వాతి, లక్ష్మీప్రియ, వందన పాల్గొన్నారు.



వీరభద్రస్వామికి పూజలు నిర్వహిస్తున్న వెంకటేశం, కాసుల వినోద్



ఆర్థిక సహాయం అందజేస్తున్న టీడీపీ నేతలు

అంకితభావంతో పనిచేసే వారికి అండగా టీడీపీ

రాంనగర్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో పనిచేసే వారికి పార్టీ అండగా నిలుస్తుందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి.సాయిబాబా తెలిపారు. నాంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బాలకృష్ణ అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో గురువారం దోమలగూడలోని టీడీపీ నగర కార్యాలయంలో దానం బాలకృష్ణ సతీమణి భాగ్యమ్మకు పార్టీ నేతలు ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు విఠల్, భానుప్రకాష్, సత్యనారాయణ, కిరణ్, సి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి భారీగా పెరిగిన సభ్యత్వ నమోదు

నల్లకుంట, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం రానున్నదని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కె.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో టీడీపీ సభ్యత్వ నమోదు 1.78 లక్షలకు చేరుకుందన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో పార్టీకి ఎంత ప్రజాబలం ఉందో ఈ నూతన సభ్యత్వమే నిదర్శనమన్నారు. గురువారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ సంస్థాగత నిర్మాణంపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించిందని, నాయకులు, కార్యకర్తలు కూడా కృషి చేయాలని సూచించారు.

ఎల్ఆర్ఎస్ రాయితీ పట్ల హర్షం

ముషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజులో 25శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రియాల్టర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. గురువారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఎం.నర్సయ్య మాట్లాడుతూ...నాలుగున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ లేఔట్‌లోని ప్లాట్‌లను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ చెల్లించడానికి ప్రభుత్వం ఇచ్చిన మార్చి 31 గడువును మరో నెలపాటు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు సుధాకర్, విక్రమ్, రాకేష్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

'ధర్మ రక్షణ కోసం యువత కృషిచేయాలి'

ముషీరాబాద్, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): దేశం కోసం, ధర్మ రక్షణ కోసం హిందువులంతా సంఘటితం కావాలని హిందూవాహిని రాష్ట్ర నాయకుడు రాధా మనోహర్ దాస్ అన్నాడు. గురువారం హిందూవాహిని ఆధ్వర్యంలో ముషీరాబాద్‌లో భారీద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... యువత దేశ రక్షణ కోసం సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని సీనియర్ నాయకుడు బబ్లూ, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు వినయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

అనురాగ దంపతుల పురస్కారానికి బింగి ఎంపిక

చిక్కడపల్లి, ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి): అనురాగ దంపతుల పురస్కారానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్, జ్యోతి దంపతులు ఎంపికయ్యారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఈ పురస్కారసభ ఈనెల 22న సాయంత్రం త్యాగరాయ గానసభలో జరుగుతుందని, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వచైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పురస్కారాన్ని ప్రదానం చేస్తారని నిర్వాహకులు తెలిపారు.